వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 12 జనవరి 2024

# మదనపల్లె వైసిపి అభ్యర్థిగా నిస్సార్‌అహ్మద్

## మూడోజాబితాలో విడుదల చేసిన వైసిపి



మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా ఎస్.నిస్సార్ అహ్మద్‌ను గురువవారం అధికారంగా ప్రకటించారు. గురువారం సాయంత్రం మంత్రి బోత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహా దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అభ్యర్ధుల మూడోజాబితాను అధికారికంగా ప్రకటించారు. ఈ జాబితాలో మదనపల్లె నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా నిస్సార్ అహ్మద్‌ను ఎంపిక చేశారు. దీంతో రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లె వైసిపి అభ్యర్థిగా నిస్సార్ ఆహ్మద్ పోటీ చేయనున్నారు. వృతిరీత్యా ఇంజనీర్ అయిన నిస్సార్ ఆహ్మద్ పంచాయిత్ రాజ్ డిపార్టమెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేసి పదవి విరమణ చేశారు. సర్వీస్ మొత్తం మదనపల్లె, తంబళ్లపల్లి నియోజక వర్గాలో పనిచేయటంతో పట్టణ ప్రజలకు సుపరిచితుడు అయ్యాడు. నిస్మార్‌ఆహ్మద్‌కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి దీవెనలు వుండటంతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. నిస్సార్‌అహ్మద్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించటంతో పలువురు వైసిపి నాయకులు అయన్ను కలిసి అభినందనలు తెలియజేశారు.

# రూ.8లక్షలు విలువ గల ఎర్రచందనం స్వాధీనం

పీలేరు, జనవరి 11 ప్రభాతవార్త



డీఎఫ్ఓ సంచారదళ నిఘా విభాగం పీలేరు వారికి అందిన రహస్య సమాచారం మేరకు సుండుపల్లె నుంచి పీలేరు మీదుగా చెన్నైకు వెళుతున్న వాహనాన్ని పొంతల చెరువు క్రాసు వద్ద కాపు కాచి చూడగా వేకువ జామున శివరామపురం మీదుగా అతి వేగంగా వెళ్లారు. కారు వేగంగా రావడంతో అప్రమత్తమైన మేము కారును ఆపి చూడగా కారును ఆపకుండా వేగంగా వెళ్లారు. ఆ కారును సిబ్బందితో కలిసి వెంబడించగా చీకటిలోడీఎల్ 7హెచ్6037 నెంబరు గల కారు వదలి అందులోని వ్యక్తులు పారిపోయారు. కారును పరిశీలించగా అందులో 5 ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటి బరువు 149 కేజీలు ఉంది. కారుతో సహా ఎర్రచందనం విలువ రూ.8 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ దాడులలో డీఎఫ్ఓ సుబ్బారెడ్డి, ఎఫ్ఆర్ఓ వెంకటరమణ, సిబ్బంది ప్రతాప్, ప్రభుతేజ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పథకాలపై ప్రత్యేక దృష్టి సారించండి

## అధికారుల సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు



కడప జనవరి 11, ప్రభాతవార్త

జిల్లాలో అన్నిరకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, అన్ని రకాల సంక్షేమ పథకాల అమలు తీరుపై.. అన్ని జిల్లాల కలెక్టర్ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సంబందిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాను అన్ని అంశాలలో ముందంజలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి, వైయస్సార్ క్లినిక్ లు, తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై దృష్టిని సారించి వెంటనే పనులు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలని పంచాయతీరాజ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నాడు- నేడులో భాగంగా జరుగుతున్న పనులను నిర్దేశిత లక్ష్యంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమావేశం నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరుగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల ద్వారా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, ఐ సీడీఎస్, హౌసింగ్,ఎస్ ఎస్ ఏ పీవో శ్రీలక్ష్మి, కృష్ణయ్య, అంబవరం ప్రభాకర్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న తోడుతో

# చిరువ్యాపారులకు ఆర్థిక ప్రగతి

## జిల్లా వ్యాప్తంగా 16,004 మందికి లబ్ధి, 20.105 మంది మహిళలకు వడ్డీ రాయితీ

కడప జనవరి 11, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "జగనన్న తోడు" పథకం.. చిరు వ్యాపారుల జీవితాల్లో ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాల యం నుంచి మంత్రులు, సంబందిత ముఖ్య కార్యదర్శులతో కలిసి.. "జగ నన్న తోడు" పథకం 8వ విడత లబ్ది మొత్తాన్ని లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్‌నొక్కి ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు.. డిఆర్డీఏపిడి ఆనంద్ నాయక్, మెప్మా పి డి సురేష్ రెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జల వెంకట లక్ష్మి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహా మండలి సలహాదారులు పి. శివ ప్రసాద్ రెడ్డిలు హాజ రయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. స్థానిక విసి హాలులో 8వ విడత "జగనన్న తోడు" పథకానికి సంబంధించి జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని 16,004 మంది చిరు వ్యాపారులకు మంజూరయిన రూ.16,93, 37,000లతో పాటు.. 20,105 మంది మహిళలకు మంజూరైన రూ. 44,41,899ల వడ్డీ రాయితీ మొత్తం మెగా చెక్కును.. గౌరవ అతిథులతో కలిసి కలెక్టర్ వి.విజయ్ రామరాజు లబ్దిదారులకు అందజేశారు. విసి అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జగనన్న తోడు కార్యక్రమం ద్వారా పేద చిరు వ్యాపారస్తులకు ఎలాంటి వడ్డీ లేకుండా రూ.10 వేలు అందించడం జరుగుతోందని, ఈ రుణం సంవత్సర కాలంలో వడ్డీ లేకుండా కేవలం రూ.10 వేలు మాత్రమే తిరిగి చెల్లించేలా ప్రభుత్వం సౌలభ్యం కల్పించిం దన్నారు. ఋణం పూర్తయిన తరువాత మరోసారి రూ.10 వేలు తీసుకునే అవకాశం ఉందన్నారు. "జగనన్న తోడు" పథకాన్ని లబ్దిదారులు సక్రమంగా సద్వినియోగించుకుని తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటూ.. బలోపేతం కావాలని కలెక్టర్ కోరారు. జగనన్న తోడు పథకం ద్వారా.. అందిన ప్రభుత్వ ఆర్థిక సాయంతో.. లబ్దిదారుల కుటుంబాల్లో ముందస్తు సంక్రాంతి కళ కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయంతో వ్యాపారాన్ని మరిం త అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ.. లబ్దిదా రులకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అర్హత ఉండి "జగనన్న తోడు" లబ్దిని ఇంకనూ ఎవరై నా పొందలేక పోయి ఉంటే.. సంబందిత గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతరా యంగా సాగే ప్రక్రియ అని.. "జగనన్న తోడు" పథకంకు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రంలో సంబందిత డీఆర్డీఏ, మెప్మా అధికారులను గానీ తెలియచేయవచ్చున్నారు. జగనన్న తోడు అన్ని విడతలు (1 నుండి 8వ విడత వరకు) కలిపి జిల్లా మొత్తం ఇప్పటి వరకు 89,848 మంది లబ్దిదారులకుగాను రూ.163, 18,07,000లు పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్రం లోనే అత్యధిక ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద చిరు వ్యాపారులకు మరియు సంప్రదాయ వృత్తి వ్యాపారులకు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, డిఆర్డీఏ పిడిలు సురేష్ కుమార్, ఆనంద్ నాయక్, సంబందిత సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకు అధికారులు, డిపిఎంలు ధనుంజయ, నగసరాజు, స్వయం సహాయక సంఘ మహిళా సభ్యులు, జగనన్నతోడు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సంక్షేమమే లక్ష్యం

## సఫాయి కర్మచారీ జాతీయ కమిషన్ సభ్యులు డా॥పి.పి.వవ

కడప జనవరి 11, ప్రభాతవార్త




పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, కుటుంబ భద్రత, సంక్షేమం కోసం.. సఫాయి కర్మచారీ జాతీయ కమీషన్ నిరంతరం పాటుపడుతోందని సఫాయి కరంచారీ కమిషన్ సభ్యులు డా.పి.పి.వవ పేర్కొన్నారు. గువారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. జిల్లాలోని సఫాయి కరంచారీలు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు.. సంబందిత జిల్లా అధికారులతో.. సఫాయి కరంచారీ వ్యవస్థ జాతీయ కమీషన్ సభ్యులు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అధ్యక్ష తన ఏర్పాటైన ఈ సమావేశానికి.. సఫాయి కరంచారీ జాతీయ కమీషన్ సభ్యులు డా.పి.పి.వవతో పాటు.. కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ తుషార్ డూడీ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.పి.పి.వవ మాట్లాడుతూ.. ఈ రోజు సమాజం ఆరోగ్యకరంగా, ఆహ్లాదకరంగా ఉందంటే.. సఫాయి కరంచారీ వ్యవస్థలోని పారిశుధ్య కార్మికుల శ్రమ ఫలితమే అన్నారు. పారిశుధ్య కార్మికులు, వారి కుటుంబాలు ఆరోగ్యవంతంగా ఉంటేనే.. నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉంటాయన్నారు. ప్రత్యేకించి కోవిడ్ విపత్కర సమయంలో పారిశుధ్య కార్మికులు సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వచ్ఛ భారత్ మిషన్" సఫలీకృతంలో.. పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. సఫాయి కరంచారీ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రత్యేక కమీషన్ ను ఏర్పాటు చేసి.. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. జాతీయ స్థాయిలో "నేషనల్ సఫాయి కరంచారీ ఫైనాన్స్ డెవెలప్ మెంట్ కార్పోరేషన్" ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల ఆర్థికాభివృద్ధి కోసం రుణాలు కూడా అందించడం జరుగుతోందన్నారు. పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం.. కేంద్ర ప్రభుత్వం "ఆయుష్మాన్ భారత్" పథకం ద్వారా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ, "ఆవాస్ యోజన" ద్వారా హౌసింగ్ పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ.. సఫాయి కరంచారీ కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే.. తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మురికి నిల్వల తొలగింపులో ఎక్కడా కూడా కార్మికులు చెతితో పారిశుధ్య చర్యలను చేపట్టకూడదని.. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వ చట్టం కూడా చేసిందన్నారు.

# అంబేద్కర్ నిర్ధేశించిన సామాజిక న్యాయ మార్గంలో నడవాలి



రాయచోటి,జనవరి 11, ప్రభాత వార్త :

ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రత్న డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ నిర్ధేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సామాజిక సమత సంకల్పంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛాయ చిత్ర పదర్శనను ప్రారంభించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 19న విజయవాడలో దాదాపు 400 కోట్లతో 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్పూర్తిగా ఘనంగా ప్రారంభిస్తున్నట్లు వారు చెప్పారు. ఆ మహానేత జీవిత చరిత్ర సమాజానికి చేసిన సేవ ప్రతి ఒక్కరు తెలుసు కోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, డిఆర్ఓ సత్య నారాయణ, ఆర్‌డిఓలు రంగ స్వామి, రామక్రిష్ణారెడ్డి, మురళి, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి జాకీర్‌హుసేన్, పాల్గొన్నారు.




# అపుడు అలా... ఇపుడు ఇలా

## అధికారికంగా రాజంపేట అసెంబ్లీ టికెట్ ఆకేపాటికే

రాజంపేట అర్బన్ జనవరి 11, ప్రభాతవార్త



రాకీయాల్లో ఆధిపత్యం ఎల్లకాలం సాగదు. అందుకే పెద్దలు బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవుతాయని చెప్పింది ఇపుడు అక్షర సత్యమయింది. బలమున్న వాడు బలహీనున్ని అణగదొక్కడం సహజం. అంగబలం, ఆర్థిక బలం 2019 ఎన్నికల్లో ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి పాలిట శాపం కాగా, మేడా మల్లికార్జునరెడ్డికి వరంగా మారింది. ప్రతి ఎన్నికల్లో చివరి నిమిషం వరకు అమర్‌నాథ్‌రెడ్డే అభ్యర్థి అని భావించేవారు. అయితే ఊహించని విధంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాజంపేట సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మేడా మల్లికార్జునరెడ్డి ఒక్కసారిగా వైసిపిలోకి జంప్ కావడం, ఆ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి మల్లికార్జునరెడ్డికి టికెట్ ఖరారు చేయడంతో అమర్‌నాథ్‌రెడ్డి షాక్‌కు గురయ్యారు. నాడు అమర్‌నాథ్ రెడ్డిని తెలుగుదేశం పార్టీలో చేర్పించేందుకు కొందరు నేతలు ప్రయత్నాలు కూడా చేశారు. అయితే వైఎస్ విధేయుడిగా ముద్రపడిన అమర్‌నాథ్‌రెడ్డి అందుకు ససేమిరా అన్నారు. టికెట్ రాకపోయినా పార్టీ కోసం పని చేసి అసెంబ్లీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మేడా మల్లికార్జునరెడ్డి భారీ విజయం సాధించడంలో తన వంతు పాత్ర పోషించారు. ఇది గత చరిత్ర. తాజాగా సిట్టింగ్ ఎమ్మెల్యేగా మల్లికార్జునరెడ్డి ఆర్థికంగా అంగబలం చూసుకుని ఏ టికెట్ అయినా తనకేనన్న ధీమాతో ఉన్నారు. వైసిపిలో రాజంపేట చరిత్రలోనే అత్యంత మెజార్టీతో గెలిసిన మల్లికార్జునరెడ్డి గత నాలుగున్నరేండ్ల హయాంలో మూడున్నర సంవత్సరాల పాటు పార్టీలో వర్గ రాజకీయాలతో నలిగి పోయారు. ఒకదశలో మేడా, ఆయన సోదరుడు మేడా రఘునాథరెడ్డి సీఎం వద్ద నియోజకవర్గంలో పార్టీలోనే తాము ప్రత్యర్థులతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలోనే గత ఏడాది జనవరిలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాటగా ఆయన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి రాయచోటి నియోజక వర్గంలో వర్గ రాజకీయాలకు తెరపడాలనీ, కలిసి పని చేయాలని జడ్పి చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డికి గట్టిగా సూచించినట్లు తెలిసింది. ఫలితంగా గత ఏడాదిగా ఆకేపాటి, మేడా ఒకే పడవపై ప్రయాణం సాగిస్తూ వచ్చారు. ప్రతి కార్యక్రమంలోనూ కలిసి పాల్గొన్నారు. ఇద్దరి మధ్య కుదిరిన సయోధ్యతో నియోజకవర్గంలో అధికార వైకాపాలో వర్గ విభేదాలు సమసిపోయాయని అందరూ భావించారు. మేడాకు టికెట్ ఖాయమని భావించారు. అయితే అమర్‌నాథ్‌రెడ్డి, మేడా ఒకటి కాకముందు నియోజక వర్గంలో ఉన్న విభేదాలు వారు కలిసిన తరువాత కూడా పరిష్కరించుకోలేకపోయారు. ఫలితంగా సుండుపల్లి, నందలూరు, వీరబల్లి, రాజంపేట మండలాల్లో మల్లికార్జునరెడ్డి అంటే గిట్టని వారు ఎక్కువయ్యారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ ఎవరితోనూ మేడా సఖ్యతగా వ్యవహరించలేకపోయారు. ఫలితంగా ఈ నాలుగు మండల్లాల్లోని నేతలు ఎంపీ మిథున్‌రెడ్డి తో సఖ్యత మసలుకోవడంతో మేడా, మిథున్‌రెడ్డి మధ్య సంబంధాలు సత్ఫలితాలనివ్వలేదన్న విషం టికెట్ విషయంలో స్పష్టమైంది. వారం రోజుల కిందట మేడా సోదరులు సీఎంను కలిసినపుడు మీ కుటుంబంలోనే ఒకరికి టికెట్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అయితే మిథున్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా మల్లికార్జునరెడ్డికి టికెట్ ఇస్తే తాను గట్టెక్కడం కష్టమని చెప్పడంతో మల్లికార్జునరెడ్డికి టికెట్ విషయంలో సీఎం ఒకింత వెనుకడుగు వేశారు. ఇదే విషయాన్ని జగన్‌మోహన్‌రెడ్డి మేడా రఘునాథరెడ్డితో మీ అన్న మల్లికార్జునకు టికెట్ ఇవ్వలేమని తేల్చి చెప్పడంతో అమర్‌నాథ్‌రెడ్డి టికెట్ విషయంలో లైన్ క్లియర్ అయింది. నాడు అమర్‌నాథ్‌రెడ్డి టికెట్ లభిస్తుందనుకుంటే మేడాకు లభించింది. ఇపుడు మేడా లభిస్తుందనుకుంటే అమర్‌నాథ్‌రెడ్డికి టికెట్ ఖాయమైంది. రాజకీయాల్లో ఆధిపత్య పోరు ఎల్లవేళలా సాగదని స్పష్టంగా తెలుస్తోంది. ఎవరు గెలుస్తారు... రాజంపేట రాజకీయాల్లో ఎవరు నిలుస్తారన్నది కాలమే నిర్ణయిస్తుంది.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త



వైఎస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన వారికి సీఎంఆర్‌ఎఫ్ సహాయనిధి క్రింద మంజూరైన సుమారు 4లక్షల 50వేల రూపాయలు చెక్కులను ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ గురువారం తన కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీతో పాటు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రజలకు అయ్యే ఖర్చులను అన్ని ప్రభుత్వమే భరిస్తోందని, పేద ప్రజల వైద్యానికి పెద్దపీట వేస్తు న్న జగనన్నకు ఆయన కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# నంగనూరుపల్లెలో భారత్ వికాస్ సంకల్పయాత్ర

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త



కేంద్రంలోని బీజేపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేర వేయడమే బారత్ వికాస్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యమని ప్రొద్దుటూరు నియోజికవర్గం బీజేపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ప్రొద్దుటూరు మండలం నంగనూరుపల్లెలో నిర్వహించిన భారత్ వికాస్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సామాన్య ప్రజల వద్దకు చేరా లనే ఉద్దేశంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపుమేరకు ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోని బారత్ వికాస్ సంకల్పయాత్ర కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఏర్పాటు నుండి త్రాగునీటి కొళాయిలు, స్వయం ఉపాధికి ప్రభుత్వ రుణాలు కల్పించే వరకు అన్ని పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఆయా శాఖ అధికారులు కలిసి సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు. అనంతరం ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సివి జయలక్ష్మి, పులసాల రామచంద్రుడు, ప్రొద్దుటూరు రూరల్ మండల అధ్యక్షులు కంబగిరి పశుసంవర్ధక శాఖ వెలుగు శిశుసంక్షేమ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పనితీరులో ఆదర్శంగా నిలిచిన డ్రైవర్లు, కండక్టర్లు

## అభినందించిన డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ఆర్టీసి డిపోలో పనిచేస్తూ మెరుగైన పనితీరును ప్రదర్శించిన డ్రైవర్లు, కండక్టర్లను డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి అభినందించారు. గురువారం డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొడక్ట్ వైజ్ హయ్యస్ట్ ఇ.పీ.కే తెచ్చిన వారిని అభినందించడంతో పాటు రూటు వైస్ హైయెస్ట్ ఇ.పీ.కే తెచ్చిన కండక్టర్ల అందరిని కూడ ప్రశంసించారు. రూటు వైజ్ హై ఇ.పీ.కే తెచ్చిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. కలెక్షన్ల ద్వారా ఎక్కువ మొత్తాన్ని కండక్టర్లు ఎస్ నాయబ్ పిఆర్ ప్రసాద్ కాగా డ్రైవర్లు కేవి సుబ్బయ్య, ఎల్‌వీఆర్ రెడ్డి నిలిచారు.

# ఎస్‌ఈబీ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

## సామాన్య ప్రజలపై కేసులతో వేధింపులు సరికాదు

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో సామాన్య ప్రజలపై అనవసర కేసులతో వేధిం పులకు గురిచేస్తున్న ప్రొద్దుటూరు ఎస్‌ఈబి అధికారులపై ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు నేరుగా స్థానిక ఎస్‌ఈబి కార్యాలయానికి చేరుకున్న ఆయన పట్టణంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడంలో విఫలం చెందిన అధికారులు సామాన్య ప్రజలపై వేధించడం సరికాదన్నారు. పట్టణంలో అక్రమ మద్యం విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు అవినీతి మత్తులో తూగుతున్నారన్న అనుమానం వ్యక్తం చేశారు. పట్టణంలో అక్రమ మద్యాన్ని అరికట్టేవిధంగా చర్యలు తీసుకుంటే తాను ప్రోత్సహిస్తానని, కానీ సామాన్యులపై కేసులతో వేధింపులకు గురిచేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా నేరుగా ప్రజల ఖాతాలలో నగదు జమ చేస్తున్న క్రమంలో ఎలాంటి అవినీతి లంచగొండితనానికి తావులేదన్నారు. పరోక్షంగా అమలు చేస్తున్న మద్యం విధానంలో అధికారుల అవినీతి పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్ వరి కూటి ఓబుల్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, వైసిపి నాయకులు రావులకొల్లు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు

ముద్దనూరు, జనవరి 11, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా ముద్దనూరు మండల స్థాయి క్రీడా పోటీలు ముగిసినట్లు పిడి మాధవరెడ్డి గురువారం తెలిపారు. మండల పరిధిలోని యామవరం గ్రామానికి చెందిన జట్టు కబడ్డి విభాగంలో, కోకో, షటిల్, వాలీబాల్ పోటీలలో ముద్దనూరు క్రీడాకారులు విజేతలుగా నిలిచినట్లు పేర్కొన్నారు. మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు నియోజికవర్గ స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, సుబ్బారావు, పిడి ఇశ్రాయిల్, ప్రధానోపాధ్యాయులు రాజాబాబు, ప్రైవేట్ పాఠశాల పీఈటీలు నరేష్, చంద్ర, యోగ మాస్టర్ రామ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 31వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

లక్కిరెడ్డిపల్లె, జనవరి 11, ప్రభాతవార్త



అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె గురువారం నాటికి 31వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచాలని, న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం ఆపమని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి, ప్రభావతి, ఓబులమ్మ, నాగమణి, రుక్మిణి, వాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# చందన స్వయం సహాయక గ్రూపుకు ఎమ్మెల్యే ఆర్ధిక సహాయం

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని చందన స్వయం సహాయక మహిళా గ్రూపులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి 1లక్ష 40వేలు ఆర్ధిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చందన డ్వాక్రా సంఘంలోని మహిళలకు గ్రూపు రుణము చెల్లింపులో గ్రూప్ లీడర్ నగదును ఉంచుకొని తిరిగి చెల్లించని కారణంగా మిగిలిన మహిళలపై రుణం చెల్లించాల్సి ఉంది. ఈ నేపధ్యంలో స్థానిక ఎమ్మెల్యేకు మోసపోయిన మహిళలు కలిసి తమ గోడును ఆయన దృష్టికి తెచ్చారు. గ్రూపులో మొత్తం రూ.2లక్షల 80వేలు చెల్లించాల్సి ఉండగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి 1,40,000చెల్లించి మహిళలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా తమకు ఆర్ధిక సహాయం చేసి ఆదుకున్న ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటామని బాధిత మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగేశారెడ్డి, సౌరి సుభాష్‌రెడ్డి, ఎద్దుల రాయపురెడ్డి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అవగాహన

రామాపురం, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలోని రాచపల్లి, హసనాపురం గ్రామాలలో ఉద్యాన శాఖాధికారిని టి.నాగమణి ఆధ్వర్యంలో గురువారం మామిడి పూత మరియు పిందె సమయంలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూత పెరగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన విధానం వివరించారు. మామిడిలో పూమొగ్గ దశలో తేన మంచు, పురుగు, మసి తెగులు, పక్షి కన్ను తెగులు, బూడిద తెగులు తదితర తెగుళ్ల నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ లీటరు నీటికి పిచికారి చేయాలని సూచించారు. మామిడి పిందె గోలీ కాయ నుంచి నిమ్మకాయ సైజు ఉన్నప్పుడు 10 సంవత్సరాలుపై బడిన చెట్లకు 2వ సారి ఎరువులు యూరియా 1 కేజీ, పొటాస్ 750 గ్రాములు చెట్లకు చొప్పున భూమిలో వేసి ఫిబ్రవరి, మార్చినెలల్లో నీటి తడులు 15 రోజులకొక సారి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు అప్సర్ అలీఖాన్, వెంకట రమణ, రైతులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీ విడుదల

కడప ఎడ్యుకేషన్, జనవరి 11, ప్రభాతవార్త



రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యో గులకు ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండరు, మెగా డీఎస్సీ విడుదల చేస్తామని నమ్మబలికి నిరుద్యోగ ఓట్లు దండుకున్నారని తీరా అధికారంలోకి వచ్చాక విస్మరిం చారని విద్యార్థి యువజన సంఘం నాయకులు మండిపడ్డారు. పీడీ ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్‌కుమార్, పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు, ఏఐఎస్‌బీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఎస్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబులు మాట్లాడుతూ నరపతి ఏటా 1వ తేదీ జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని నిరుద్యోగులను నిలువునా మోసగించారని సీఎం జగన్ పట్ల అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారంగా ఉపాధి కల్పన కార్యాలయంలో యువత తమ పేర్లు నమోదు చేసుకున్న వారి సంఖ్య డిసెంబరు 2022 నాటికి 6.16 లక్షల మందికి చేరుకుందని జగన్ సర్కార్ నాలుగేళ్లుగా డీఎస్సీ అంటూ నిరుద్యోగ యువతను మోసం చేశారని ఇప్పటికైనా విడుదల చేయకపోతే రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ యువతతో కలిసి ప్రచారం నిర్వహించి చరమగీతం పాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మనోజ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య కోర్సులలో ఉచిత శిక్షణ

కడప ఎడ్యుకేషన్, జనవరి 11, ప్రభాతవార్త

ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా కడప జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య వృత్తి విద్య కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9063082227 నంబరును సంప్రదించాలని కోరారు.

# నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

కడప వైద్యవిభాగం, జనవరి 11, ప్రభాతవార్త



నగరంలోని వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్‌లో జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తాహిర్ ఆధ్వర్యంలో సంస్థ రూపొందించిన సేవ్ గర్ల్స్ చైల్డ్ అనే నినాదంతో నూతన సంవత్సర క్యాలెండరును కడప డీఈవో రాఘవరెడ్డి మరియు జిల్లా కోర్టు డిప్యూటీ డైరెక్టర్ ఖాదీరున్నిసాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి గత పన్నెండు సంవత్సరాల నుంచి ఎన్నో సేవలు నిర్వహిస్తున్న తాహిర్‌ను ముందుగా వారు అభినం దించారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణ, ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ జిల్లా అధ్యక్షులు రమణ, ఐయూఎంఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు అలీషేర్, జనవికాస్ రాష్ట్ర కార్యదర్శి యూసఫ్ బాషా, జనవికాస్ కన్వీనర్ మన్సూర్ అలీఖాన్, సంస్థ డైరెక్టర్ తారిక్ అలీ, సంస్థ ప్రతినిధులు, క్రీసెంట్ జిలానీ బాషా, డా.శ్రీనివాసులు, నాసర్ అలీ, ఇసాక్, వవిక్టర్, అప్నా, కడప ఫజల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ధ్వరారోహణం(నాసాన్)

కడప వైద్యవిభాగం, జనవరి 11, ప్రభాతవార్త



ఈ నెల 25న స్థానిక ఆస్థాన ఏ హజరత్ సయ్యద్ షా గౌస్ సరమ్మద్ ఖాద్రి రహమతుల్లా అల య్ 185వ గంధోత్సవం (ఉరుసు) సందర్భంగా బుధవారం ధ్వజారోహణం ఉంటుందని పీఠాధిపతి సయ్య ద్ షా ఇలియాస్ బాషా ఖాద్రి, కమిటీ సభ్యులు షేక్ కరీముల్లా, అలీం, పర్వేజ్, నాసర్ ఆయూబ్ ఖాన్ తెలి పారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కడప రవీంద్రనగర్ హుజరా మసీదు వద్ద 12వ తేదీ రాత్రి 8 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

దువ్వూరు, జనవరి 11, ప్రభాతవార్త



మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గురువారం అందేశారు. ఏకోపల్లెకు చెందిన పంగా దస్తగిరమ్మకు రూ.2లక్షలు, కానగూడూరుకు చెందిన లక్ష్మీదేవికి రూ.2లక్షలు, దువ్వూరుకు చెందిన బాల వెంకట సుబ్బయ్యకు రూ.70వేలు సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తను పరామర్శించిన శ్రీనివాస రెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 11, ప్రభాతవార్త



వైసీపీ మూకల దాడిలో గాయపడిన టీడీపీ కార్యకర్తను గురువారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ పరామర్శించారు. చలమారెడ్డిపల్లెలోని టీడీపీ కార్యకర్త హనుమంతు ఇంటికి వెళ్లి వారిని పలకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగరంలో వైసీపీ అండ దండలతో వారి మూకలు పెట్రేగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.

# నగర అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## – సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 11, ప్రభాతవార్త



కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో జరుగుతున్న జాప్యంపై సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి సిటీ కాంగ్రెస్ నాయకులతో కలిసి మాసాపేట సర్కిల్ నుంచి మార్కెట్ యూర్డు వరకు 26, 29 డివిజన్ల పరిధిలోని ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల జాప్యంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి యుద్ధ ప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహ్మద్ అలీఖాన్, మాజీ కార్పొరేటర్ రహమతుల్లాఖాన్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, మానవ హక్కుల జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, కార్మిక విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ హబీబ్, ఓబీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోవూరి శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుళాయప్ప, డివిజన్ బాధ్యులు చంద్ర, అరుణ్, 42వ వార్డు సాదిక్, ఫరీద్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శ్యామలా దేవి, 31వ డివిజన్ రఫీ, సిటీ జనరల్ సెక్రటరీ లోకేశ్వరి, వెంకట సుబ్బమ్మ, సులోచన, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మామిళ్ల నరసింహులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల కడప జిల్లా

## అధ్యక్షునిగా ఎగువగడ్డ రంగయ్య ఏకగ్రీవ ఎన్నిక

కడప వైద్యవిభాగం, జనవరి 11, ప్రభాతవార్త



ఏపీ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షుడు పత్తూరు గురుస్వామి ఆధ్వర్యంలో 2024 నూతన క్యాలెండరును ఆవిష్కరించడం జరిగింది. కడప నగరం కోఆపరేటీవ్ కాలనీ సొసైటీ కల్యాణ మండపంలో చాలా పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంక్షేమ సంఘం అధ్యక్షులు కనకారావు, రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు, రాష్ట్ర కళాకారుల అధ్యక్షులు యల సుందరరావు, గౌరవాధ్యక్షులు యల్లమందరావు, బీసీ అధ్యక్షులు లింగమూర్తి బీసీ సభ్యులు వాయిద్య కళాకారులు, కమిటీ సభ్యులు, వృత్తి కళాకారులు, ఉద్యోగ కమిటీ హెల్త్ కమిటీ హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం అందరి సమక్షంలో నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల కడప జిల్లా అధ్యక్షులుగా ఎగువగడ్డ రంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ఇంత విజయ వంతం చేసిన కమిటీ అధ్యక్షులు పత్తూరు గురుస్వామి, కమిటీ సభ్యులకు, నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారులకు అందరికీ కడప జిల్లా అధ్యక్షులు ఎగువగడ్డ రంగయ్య అభినందనలు తెలిపారు.

# ఘనంగా వడ్డెర ఓబన్న 217వ జయంతి

కడప వైద్యవిభాగం, జనవరి 11, ప్రభాతవార్త



వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జి.రమణయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు ధైర్యవంతుడు, పరాక్రమ వంతుడు వడ్డె ఓబన్న 217వ జయంతిని స్థానిక పాత రిమ్స్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధుడు ఓబన్న చూపిన ధైర్యసాహసాలు, సేవలు, దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు బత్తల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి నారాయణ, రాష్ట్ర నాయకులు ఓర్సు బాలకొండయ్య, జిల్లా నాయకులు రాయచోటి వెంకట సుబ్బయ్య, రాచయ్య, దేరంగుల శీను, నంద్యాల సుబ్బరాయుడు, బత్తల బైరవుడు, వేణుగోపాల్, బాలచంద్ర, రామచంద్ర పాల్గొన్నారు.

# రైలు స్టాపేజ్ గురించి రైల్వే డివిజన్ మేనేజర్‌కు వినతి

## – గుంతకల్లు బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి

ఓబులవారిపల్లె, జనవరి 11, ప్రభాతవార్త



రాజంపేట రైల్వేకోడూరు రైల్వే సమస్యలు స్టాపేజ్‌లను రేణిగుంట, నంద్యాల పొడిగించు రైల్లు అన్ని రైల్వే స్టేషన్లలో స్టాపింగ్ కల్పించాలని గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజర్ మనీష్ అగర్వాల్ దృష్టికి గుంతకల్లు బోర్డు మెంబర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి గురువారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనీష్ అగ్వార్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కరోనా ముందు రాజంపేట మరియు రైల్వేకోడూరులో ఆగుతున్న హరిప్రియ, చెన్నై సెంట్రల్ మెయిల్ రైళ్లను ఆపా లని, రైల్వే కోడూరు అండర్ బ్రిడ్జీ డబుల్ రోడ్డు ఓబులవారిపల్లె దగ్గర ఉన్న అండర్ బ్రిడ్జీ పనులు వేగవంతం చేయాలని కోరారు. కోడూరులోని వికలాంగులకు రైలుపాస్‌లు తొందరగా మంజూరు చేయాలని కోరారు. నందలూరులో ఉన్న ఓల్డేజ్ రైల్వేపెన్షన్‌దారులకు క్వార్టర్స్‌ను మరమ్మతులు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

# రేపటి నుంచి ఓపెన్ కోర్టు షటిల్ టోర్నమెంట్ పోటీలు

గాలివీడు, జనవరి 11(ప్రభాతవార్త):



సంక్రాంతి పండుగ సందర్భంగా గాలివీడు స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ వారిచే 13, 14, 15వ తేదీలలో నియోజక వర్గ స్థాయి ఓపెన్ కోర్టు షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు గాలివీడు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ టోర్న మెంట్‌లో పాల్గొనదలచిన వారు ముందుగా తమ పేర్లను 9393434384, 9703822003 నెంబర్లకు కాల్ చేసి తమ జట్ల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి సహకా రంతో ఆయన చేతుల మీదుగా ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, ప్రత్యేక బహుమతిగా రూ.5 వేలను అందజేయడం జరుగుతుందని స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తెలిపారు.

# జడ్‌పిటిసిని విమర్శించే అర్హత లేదు

## వైఎస్‌ఆర్‌పి ఎంపిటిసిలు

వేంపల్లి జనవరి 11, ప్రభాతవార్త



స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డిని విమ ర్శించే అర్హత తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డికి లేదని వైకాపా ఎంపిటిసిలు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక గండిరోడ్డులో ఉన్న వైఎస్ ఆర్సీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 30 ఏళ్ల నుంచి వివిధ పదవుల ద్వారా వేంపల్లె మండలాభివృద్ధికి విశేష సేవలు అందించిన ఘనత జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి దేనన్నారు. అలాగే టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి, కన్వీనర్ రామమునిరెడ్డి చౌకబారు విమ ర్శలు చేయడం సమంజసం కాదన్నారు. సిఎం సొంత నియోజకవర్గం పులి వెందుల తర్వాత వేంపల్లె మండలం ఎంతో అభివృద్ధి జరిగిందని, నాలుగు న్నరేళ్ల కాలంలో వందల కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగాయని, వాటిని చూసి ఓర్వలేక స్థానిక జడ్పీటీసీపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ కూడా గెలవలేని స్థాయి రామ మునిరెడ్డిదని అన్నారు. గిడ్డంగివారిపల్లి మిని రిజర్వాయర్‌కు సంబంధించి సుమారు రూ.70-80 కోట్లు పనులు జరిగాయని, అయితే కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవికుమార్‌రెడ్డి చెరి యాభైకోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించడం అవివేకంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ హయాంలో వేంపల్లె పంచాయతీ పరిధిలో 10 ఎంపిటిసిలు ఉండగా.. రిజర్వేషన్ ప్రాతిపదికన అభ్యర్థులను పెట్టడం జరిగిందని, ఇడుపులపాయ నుంచి ఎంపిటిసి అభ్యర్థిగా ఎమ్.రవి కుమార్ రెడ్డి పోటీ చేయాల్సి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీ, వైస్ ఎంపిపి బాబాషరీఫ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణి గోపాల్ రెడ్డి, భారతి, హబిబుల్లా, కొండయ్య, బ్రహ్మయ్య, కోఆప్షన్ అస్సానయ్య వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వైకాపాను బంగాళాఖాతంలో కలిపేదాం

## మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి

రాయచోటి,జనవరి 11, ప్రభాత వార్త :



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దామని, రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ స్వర్ణయుగాన్ని స్థాపి స్తుందని, రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెలుగు దేశంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో జగన్ సర్కార్ ఆరాచక పాలన సాగిస్తుందని, త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి జగన్ మోహన్ రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాతి యుగాన్ని మైమరపిస్తుందని, జగన్ పాలనకు చరమగీతం పాడి, తెలుగు దేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొంటే స్వర్ణయుగం వస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పెట్రోల్ ధర అధికంగా ఉందన్నారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా తెలుగుదేశం, జనసేన ఒక్కటై ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సూపర్ సిక్స్ పథకాలను తెలుగు దేశం పార్టీ అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసి బస్సులలో ప్రయాణం కల్పిస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు ఇబ్బంది లేకుండా వారికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రైతాంగాన్ని జగన్ సర్కారు పూర్తిగా నట్టేట ముంచిందని, బిసిలను పూర్తిగా మోసం చేసి కార్పొరేషన్‌లకు ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. జయహో బిసి ద్వారా తెలుగు దేశం పార్టీ న్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి ఆదా యాన్ని పెంచే సామర్థ్యం చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు. పేదరికంలేని సమాజాన్ని తీసుకొచ్చేందుకు తెలుగుదేశం పార్టీ ప్రత్యేక ప్రణాళికలు రూప కల్పన చేస్తున్నట్లు రమేష్‌కుమార్‌రెడ్డి చెప్పారు. చంద్రబాబునాయుడు ప్రారంభించిన ""రా కదలిరా" సభలకు అనూహ్య స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, పట్టణ అధ్యక్షులు బోన మల ఖాదర్‌వలి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, పెమ్మాడ పల్లె సర్పంచ్ వాసు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలో చేరికలు

మైదుకూరు జనవరి 11, ప్రభాత వార్త



మైదుకూరు మునిసిపాలిటి 10వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చెరారు. 10వ వార్డుకు చెందిన చెంద్రాయుడు వారి అనుచర వర్గం సూమా రు 20 కుటుంబాలు టిడిపిలో చెరారు. వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆసందర్భంగా పుట్టా సుదాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీలో చెరిన వారికి లన్ని విదాల సముచిత స్థానం కల్పిస్థానని వచ్చె ఎన్నికల్లో అందరు కలిసి కష్టపడి పనిచేసి నాగెలుపుకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు,10వ వార్డు కౌన్సిలర్ సుబ్బారెడ్డి,జనసేన ఇంచార్జీ మాల్యోత్ర, తెలుగుదేశం సీనియర్ నాయకులు ధనపాల జగన్, బి.యన శ్రీనివాసులు, పాలమాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులతో ఆర్‌డిఒ శ్రీనివాసులు సమావేశం

రాజుపాళెం,జనవరి11,ప్రభాతవార్త



మండల పరిధిలోని పలుగ్రామలో ఎన్‌హెచ్440 జాతీయరహదారి కొరకు సర్వే ప్రకారం పొలం లేక స్థలం కోల్పోతున్న రైతులతో గురువారం జమ్మల మడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి జి.శ్రీనివాసులు మండల పరిషత్ కార్యాలయంలో భూసేకరణ, పరిహారం పైన సమావేశం నిర్వహించి జాతీయ రహదారికి రైతులు కోల్పోతున్న పంటపొలాల ఆయా గ్రామల పొలాల రిజిస్ట్రేషన్ స్టాంపుడ్యూటి అనుగుణంగా ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తు ఒదని తెలియజేశారు. మండల పరిధిలోని కొర్రపాడు, రాజుపాళెం, వెలవలి, టంగుటూరు, అర్కటవేముల, పగిడేల, దద్దనాల, వెల్లాల రెవిన్యూ గ్రామాల లోని పంటపొలాలు, స్థలాలు జాతీయరహదారికి స్థలసేకరణకు సర్వే పూర్తిచేసిన విషయం విదితమే ఏఏ సర్వే నెంబరులో ఎంతపొలం ఏరైతు కోల్పోతున్నది రెవిన్యూ అధికారులు ఇప్పటికే తెలియ జేసినారు దానికి ప్రభుత్వం అందిజేయు పరిహారం ఏఏరెవిన్యూ గ్రామాల పోలాలకు ఎంతెంత ప్రభుత్వం నిర్ణయించి నది. రహ దారి నిర్మాణంతో పొలాలలో రైతులు ఎదుర్కొను సమస్యలను వివరించి వాటిని అధిగమించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రొద్దుటూరు పట్టణంనకు దగ్గరగా ఉన్న భూముల ధరలు చాలా ఎక్కువగా పలుకు తున్నందున ప్రభుత్వం ప్రకటిం చిన పరిహారం తీసుకునేందుకు రైతులు సుముఖంగా లేరు. కార్యక్రమం లో తహశీల్దార్ ఇందిరా రాణి, డిప్యూటి తాసిల్దార్ సాయినాథ రెడ్డి,ఏఇ సురేంద్రా రెడ్డి, సర్వేయర్ గురుశేఖరరెడ్డి, ఇంచార్జ్ ఆర్ఐ అశోక్‌కుమార్ భూములు కోల్పోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల వివరణకే వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర

చిన్నమండెం, జనవరి 11(ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలపడానికి వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర ఉద్దేశం అని అన్నమయ్య జిల్లా బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు శివప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం మండలంలోని మల్లూరు, కొత్తపల్లె గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభు త్వం అందిస్తున్న 17 రకాల పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే డ్రోన్ ద్వారా పొలాలకు మందులు పిచికారీ చేసే విధానాన్ని డెమో ద్వారా చూపించారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇచ్చే గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, వ్యవసాయాధికారిణి గీత, ఈఓపీఆర్‌డీ పవన్‌కుమార్, సర్పంచ్ నజీర్‌బాషా, ఏపీఓ మాధవి, ఏపీఎం, పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్ష తప్పదు

తంబళ్లపల్లె, జనవరి 11, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం తంబళ్లపల్లె పోలీసు స్టేషన్ ఎస్సై లోకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయం పోలీసు కానిస్టేబుల్ రాఘవేంద్ర క్రాస్ రోడ్డు, వైఎస్ఆర్ సర్కిల్, పెద్దమండెం రహదారి, పాత బస్టాండు, రాగిమాను ఎసెంటర్ వద్ద పలు హోటళ్లను, చిల్లర దుకణాలను తదితర షాపులు పరిశీలించి బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే శిక్ష తప్పదని షాపుల యజమానులకు అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చిన్న వయసులో బాలికలకు వివాహాలు చేయరాదని పురుషులతో సమానంగా వారిని పాఠశాలలకు పంపి వారి ఉన్నతికి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో పెద్దేరు కాలువలకు మహర్దశ

– ఉపాధి హామీ ఇంజినీర్ రామన్న

తంబళ్లపల్లె, జనవరి 11, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల ప్రజలకు సాగునీటికి జీవనాడిగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు గత రెండేళ్లుగా శుభ్రం చేయకపోవడంతో కంప చెట్లతో నిండి సాగు నీరు అందలేదు. ప్రాజెక్టు పలుమార్లు నిండినా కాలువలు శుభ్రం చేయక నీరు విడుదల చేయక రైతులు పంట వేయలేకపోయారు. ఈ విషయమై పలువురు రైతులు జిల్లా కలెక్టరు గిరీష పీఎస్‌కు ఫిర్యాదులు పంపారు. విషయం తెలుసుకున్న కలెక్టరు వెంటనే కాలువలు మరమ్మతులకు ఉపాధి హామీ పనులతో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయాన్ని ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్పలు కాలువల పనుల నిర్వహణ అంచనా తయారు చేయాలని ఇంజినీరు రామన్నకు సూచించారు. ఆయన యుద్ధ ప్రాతిపదికన కుడి, ఎడమ కాలువలు శుభ్రం చేయడానికి రూ.40లక్షలతో ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే పనులకు శ్రీకారం చుట్టడం విశేషం. ఆయకట్టులోని జంజురపెంట, ఆర్ఎన్.తాండా, కొటాల, గోపిదిన్నె పంచాయతీల్లోని ఉపాధి కూలీలకు పనులు దొరకడంతో పాటు కాలువలు శుభ్రమై నీరు విడుదల చేస్తే రబీ పంటలకు సులభం అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు చేపట్టడంపై కలెక్టరు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, ఉపాధిహామీ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో బాలికల ప్రతిభ

తంబళ్లపల్లె, జనవరి 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని కన్నెమడుగులో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గురువారం బాలికలు పలు క్రీడాంశాలలో తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా పోటీలలో బాలికలు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నీస్ క్రీడల్లో మండలంలోని పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీల నిర్వహణ కోసం మండలంలోని సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు, ఉపాధి ఇంజినీర్ రామన్న, కార్యదర్శులు సుశీల, సాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో సామిత్వ సర్వే

కలికిరి, జనవరి 11, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో గురువారం సామిత్వ సర్వేని పంచాయతీ అధికారులు ప్రారంభించారు. ఇటీవల మర్రికుంటపల్లె పంచాయతీలో వ్యవసాయ భూములు, పంచాయతీలోని ఇళ్లను డ్రోన్‌తో సర్వే చేశారు. గురువారం పంచాయతీ అధికారులు ఇంటింటికి వెళ్లి సామిత్వ సర్వే నిర్వహించి సమాచారాన్ని సేకరించారు. సామిత్వ సర్వే వలన ఇంటి పట్టాలు లేని వారికి పట్టాలు మంజూరు చేస్తారని అధికారులు పేర్కొన్నారు. ఈ సర్వేలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయం విలేజ్ సర్వేయర్లు సుఫియాన్, నాగభూషణం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలి

– రాజంపేట పార్లమెంటు తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నమ్మ

కలికిరి, జనవరి 11, ప్రభాతవార్త:



పీలేరులో ఈనెల 24వ తేదీ జరగనున్న తెదేపా అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంటు తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నమ్మ సాకిరి రత్నమ్మ తెలిపారు. ఈ బహిరంగ సభ పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్నదన్నారు. ఈ బహిరంగ సభకు రాజంపేట పార్లమెంటు పరిధిలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు, తెదేపా సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## తూత మంత్రంగా జంగిలి క్లియరెన్స్ పనులు

పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు

కలికిరి, జనవరి 11, ప్రభాతవార్త:

కొమ్మేపల్లి–మొరంకిందపల్లె పంచాయతీ, సాకిరేవుపల్లె నుంచి మేడికుర్తి క్రాస్ పైగా పీలేరు బైపాస్ రోడ్డు వరకు జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులు కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. దీంతో ఏమాత్రం ముళ్లపొదలు తొలగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కలికిరిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ వైసీపీ సీనియర్ నాయకుడు శివయోగి శివాజీ, మరియు గ్రామాల ప్రజలు, మర్రికుంటపల్లె నుంచి మొరంకిందపల్లె పంచాయతీ వరకు రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టరుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన కలెక్టర్ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టి ముళ్లపొదలు తొలగించి ప్రజలను ఆదుకోవాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించడం జరిగింది. దీంతో అధికారులు పనులు మంజూరు చేశారు. అయినా కాంట్రాక్టర్ రోటావేటర్‌తో తూతూ మంత్రంగా పనులు చేస్తుండడంతో ఏమాత్రం ఆ పనులు ఉపయోగపడడం లేదు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని వారు పేర్కొన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గోల్డన్‌వ్యాలీ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

కురబలకోట, జనవరి 11 ప్రభాతవార్త :

అంగళ్లు సమీపంలోని గోల్డన్‌వ్యాలీలోని సిబిఎస్ఈ స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్కూల్‌లో విద్యార్థులచే ముగ్గులను వేయించారు. వివిధ రకాల సాంప్రదాయ పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు సాంప్రదాయ వస్త్రాధారణ అలంకరించారు. ఈ సందర్భంగా గోల్డన్‌వ్యాలీ విద్యా సంస్థల ఛైర్మెన్ ఎన్‌వి.రమణారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో ఎమ్మెల్యేకి ప్రతి గడపలో విజయ దరహాసం

బి.కొత్తకోట, జనవరి 11, ప్రభాతవార్త:

బి.కొత్తకోట నగర పంచాయతీలో జరుగుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రతి గ్రామం, ప్రతి గడపలో స్థానిక ప్రజలు ఆయనకు విజయ దరహాసంతో ఘన స్వాగతాలు పలికారు. గురువారం బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని శెట్టివారిపల్లెలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి జనవవారిపల్లె, అలేటలివారిపల్లి, దిన్నెమీదపల్లె, నక్కరాశిపల్లి, తాకాటంవారిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రతి గడపలో మహిళలు స్వామి దారణలో ఉన్న ఎమ్మెల్యేకి పాదపూజ చేసి అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గతంలో మా బాధలు ఏ ప్రభుత్వం, రాజకీయ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని నేడు జగనన్న ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యేగా మీరు చేసిన సేవ మరిచిపోలేమని ఏ సమస్య ఉన్నా అప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని ఇలాంటి నాయకులే మాకు కావాలని తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేగా మిమ్మల్ని గెలిపించుకుంటామని చెప్పడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయా లేదా అని ఆప్యాయంగా అడుగుతూ సమస్యలు వచ్చిన చోట అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిపించి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసం నా శాయశక్తులా కృషి చేశానని మీ సమస్యలను గుర్తించి కుల, మత, పార్టీలకతీతంగా అడిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా చూశానని మరో మారు వైకాపా ప్రభుత్వానికి సహకరించాలని రాబోయే రోజుల్లో చారిత్రాత్మకమైన అభివృద్ధితో రాష్ట్రంలోనే తంబళ్లపల్లె మొదటి స్థానంలో నిలవడానికి వెనక్కి తగ్గేదేలే అని ధీమాగా ప్రజలకు కరతాల ధ్వనుల మధ్య హామీ ఇచ్చారు. ఆయన వెంట వైకాపా నాయకులు, మండల స్థాయి అధికారులు, తహసీల్దారు రఫీక్ అహ్మద్, ఎంపీపీఓ శంకరయ్య, నగర పంచాయతీ కమిషన్ మనోహర్, ప్రజా ప్రతినిదులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## నాయకత్వ లోపంతోనే బెడిసి కొట్టిన టిడిపి సమన్వయ సమావేశం

పెద్దమండ్యం జనవరి 10 ప్రభాతవార్త

న్యాయకత్వం లోపమా, పార్టీపైఅవిశ్వాసమా, కార్యకర్తలకు సరైనసమాచారం ఇవ్వకపోవడమా, పార్టీకిస్థానికంగాసరైననాయకుడు, లేకపోవడమా ఎందులో లోపం ఉందో తెలుసుకోవాల్సిన పరిస్థితి టీడీపి కార్యకర్తల్లో నాయకుల్లో నెలకొంది. మంగళవారం పెద్దమండ్యంలో జరిగిన టిడిపి జనసేనపార్టీ సమన్వయ సమావేశంలో ప్రజలులేకపూర్తిగా వెలవెలబోయింది. జనసేనటిడిపి పొత్తులో ఉన్నప్పటికీ కనీసం 300మంది కూడా ప్రజలుహాజరుకాకపోవడం తీవ్రనిరాశకు గురిచేసిందని ప్రజల్లోచర్చని యాంశంగామారింది. ఉన్నవారిలోబికొత్తకోట, అంగళ్ళ, మొలకలచెర్వు, ముదివేడు, తంబళ్ళపల్లెకు చెందిననాయకులు, ఉన్నారు. అందులో టిడిపి కార్యకర్తలకన్నా ఎక్కువగా జనసేనకార్యకర్తలే ఉన్నారు. అంటే టీడీపిని ప్రజలు ఆదరించడంలేదా, లేకమండలఅద్యక్షులు మదనపల్లెలో. టిడిపి పార్టీఇంచార్జి బెగళూరులోఉంటూ చుట్టపుచూపుగా వస్తూపోతూఇక క్షేడ కార్యకలాపాలు సాగించడం నచ్చడంలేదా అనేదితెలుసుకోవాల్సి వుంది. దీంతో టీడీపిపార్టీ పూర్వవైభవం కోల్పోతుందని సీనియర్‌నాయకులు చెప్పుకొస్తున్నారు. స్థానికంగాలేని నాయకులతో కలసిపనిచేయలేమనిమరి కొందరు చెపుతున్నారు. దీనికిపరిష్కారం నాయకులను ఇంచార్జీలలోమార్పులు చేయకుంటే పార్టీబలోపేతం కాదని టీడీపి, జనసేన కార్యకర్తలు నిరుత్సాహంవ్యక్తం చేస్తున్నారు. ఇందులోను టిడిపిరెండు గ్రూపులుగా ఉండడంతో మాజీఅద్యక్షుడుప్రసాద్ గ్రూపుహాజరుకాలేదు. అవగాహనా రాయిత్యంతో పార్టీమనుగడ దెబ్బతినేఅవకాశంవుంది.

## రానున్నది టిడిపి ప్రభుత్వమే

మండల టిడిపి కన్వీనర్ సిద్ద



ములకలచెరువు, జనవరి 11 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలు విజయవంతంగా జరిగాయని ఈ సభలకు ప్రజలు అధికంగా తరలివచ్చారని ములకలచెరువు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పాలగిరి సిద్ద తెలిపారు. గురువారం మొలకలచెరువు మండలంలో తంబళ్ళపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు శంకర్‌యాదవ్ ఆదేశాల మేరకు, తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలు విజయవంతంపై పత్రికావిలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాలగిరి సిద్దా మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు రా కదలిరా బహిరంగసభలు అశేష జనసందేహంతో విజయవంతం అయ్యాయని ఈ సభల ద్వారా బాబు ప్రజలకు ఈ వైఎస్ఆర్‌సిపి నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను వివరిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని రాబోయేది ఖచ్చితంగా టిడిపి, జనసేన ప్రభుత్వమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చెన్నక్రిష్ణా, వెంకటస్వామి, రమణమూర్తి, రామాంజులు, రసూల్‌ఖాన్, నాగేంద్ర, కేవి.రమణ, చంద్రబసివి, శీన, జహీర్, నారాయణస్వామి, మోహన్, శివ, విజయకుమార్, రెడ్డప్ప, మోహన్, సుబ్బిరాయుడు, ప్రతాప్, ఈశ్వరప్ప, సుధాకర్‌నాయుడు, బషీర్, చెన్నకేశవులు, నాగభూషణ, గాండ్ల రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గా తట్టి శ్రీనివాసులురెడ్డి

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త:



మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గా తట్టి శ్రీనివాసులురెడ్డి, వైస్‌ఛైర్మెన్‌గా ఎంఆర్.వెంకటేష్‌బాబును నియామకం అయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా వ్యవహరించనున్నారు. కమిటీ సభ్యులుగా బి.లక్ష్మిదేవి, ఏబి.అపర్ణ, సి.సుమ, సిపి రమణప్ప, సి.బయ్యన్న, ఎన్.జయమ్మ, బి.శంకర్‌నాయక్, మేకల రేణుక, జి.రెడ్డమ్మ, రెడ్డిపల్లె ఆశ, షేక్ ప్యారేజాన్, ఎస్‌వి.మాధవరెడ్డిలు నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ తనకు ఛైర్మెన్‌గా అవకాశం ఇచ్చిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆసియాఖండంలోనే అతిపెద్ద టమోటా మార్కెట్‌యార్డుగా ఉన్న మదనపల్లె యార్డును రాష్ట్రంలోనే అదర్శంగా అభివృద్ధి చేస్తానన్నారు. గతంలో మార్కెట్‌యార్డుకు తన సతీమణి తట్టి శారదమ్మ ఛైర్‌పర్సన్‌గా, తాను డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉందన్నారు.

## ఒడ్డె ఓబన్న జయంతిపై ఒడ్డెరులు బైక్‌ర్యాలీ

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త :

పట్టణంలో గురువారం ఒడ్డెర కులస్థుల ఆధ్వర్యంలో ఒడ్డెఓబన్న 217 జయంతి సందర్భంగా బైక్‌ర్యాలీ పెద్దఎత్తున నిర్వహించారు. ఒడ్డెరసంఘం రాష్ట్ర అధ్యక్షులు రేపన ముణి, నాయకులు బండి ఆనంద్, జె.రెడ్డప్ప, మేకల రెడ్డిశేఖర్, పద్మనాభరాజుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రింగ్ రోడ్డు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఒడ్డెఓబన్న ఆశయాలను కొనసాగిస్తామని, పట్టణంలో ఒడ్డె ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగ ప్రభుత్వం ఒడ్డెరులను ఎస్‌టిజాతితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డాన్స్ రెడ్డప్ప, హేమచంద్ర, వాసుదేవ, రవి, గుణశేఖర్, శ్రీనివాసులు, రెడ్డప్ప, తిమ్మయ్య, మేస్త్రీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త:

మున్సిపల్ బడ్జెట్ సమావేశం శుక్రవారం ఉదయం 11గంటలకు కౌన్సిల్ హాలులో నిర్వహించనున్నట్లు ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, మున్సిపల్ శాఖ అధికారులు హాజరు కావాలన్నారు. 2023–24నకు సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024–25 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలు రూపాయల్లో చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు.

## ప్రధానమంత్రి మైనార్టీ కమిటీసభ్యుడిగా ఫిర్దోష్‌ఖాన్

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త:



మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రధానమంత్రి 15 పాయింట్ల జిల్లా కమిటీలో మదనపల్లెకు చెందిన ఎస్.ఫిర్దోష్ ఖాన్‌కు సభ్యునిగా పదవి లభించింది. జిల్లా కలెక్టర్ ఛైర్మెన్‌గా వ్యవహరిస్తున్న ఈ కమిటీ మూడు నెలలకొక్కసారి సమావేశమై ముస్లిం, క్రిష్టియన్, మైనార్టీల సంక్షేమం అభివృద్ధిపై చర్చిస్తారు. ఈ సందర్భంగా ఫిర్దోస్‌ఖాన్ మాట్లాడుతూ 40ఏళ్ళ రాజకీయజీవితంలో తొలిసారిగా ఈ పదవి రావడానికి కారణమైన ఎంపి మిథున్‌రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.

## వెలుగుస్కూల్‌ను సందర్శించిన నిషార్ అహ్మద్

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త:



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమాన్ని మదనపల్లె వైఎస్ఆర్ సిపి నాయకులు నిషార్‌అహ్మద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులు, వృద్దులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం వెలుగు స్కూల్ యాజమాన్యం చేపడుతున్న సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో స్కూల్ కన్వీనర్ బాగ్యలక్ష్మీ, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వెలుగు ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌ని కలిసిన పట్టణ అధ్యక్షులు

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త:



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన మాణిక్యం ఠాగూర్‌ను మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం కలిశారు. అన్నమయ్యజిల్లా అధ్యక్షులు షేక్ అల్లాభక్షన్, రూరల్ మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, తంబళ్లపల్లె నాయకులు చల్లానాయకులతో పాటు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన సూచించనట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.

## ఉద్యోగాలకు ఆదిత్య కళాశాల విద్యార్థులు ఎంపిక

మదనపల్లె, జనవరి 11 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 9మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు తెలిపారు. గురువారం బెంగుళూరుకు చెందిన మైక్రోటెక్ అకాడమి ప్రైవేటు లిమిటెడ్‌చే జరిగిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన ట్రిబుల్ఈ, ఈసిఈ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. వీరికి ఏడాదికి రూ.3లక్షలు వేతనం ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం టిపిఓ మనోజ్‌కుమార్, హెచ్ఆర్ఎం పార్థసారధి, ప్లేస్‌మెంటు కోఆర్డినేటర్స్, అధ్యాపకులు అభినందించారు.

## వైసిపి నాయకులు నిస్సార్‌ను కలసిన ఛైర్మెన్ రవి

రామసముద్రం, జనవరి 11 ప్రభాతవార్త :



మదనపల్లె వైసిపి నాయకులు నిస్సార్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండలంలోని ఉలపాడు పంచాయతీ అభివృద్ధి ఛైర్మెన్ రవి. బిసి నాయకులు తిమ్మయ్య, సుబ్బిరెడ్డి, నరసాపురం నాయకులు, కార్యకర్తలు వెళ్ళి నిస్సార్ అహ్మద్ స్వగృహంలో పంచాయితీ అభివృద్ధి ఛైర్మెన్ రవితో పాటు పలువురు వైసిపి నాయకులు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## వికృత ఆకారాల్లో కూరగాయలు



రామసముద్రం, జనవరి 11 ప్రభాతవార్త :

పలురకాల కూరగాయలు వికృత ఆకారాల్లో కలిగి ఉన్నాయి. వీటిని చూసేందుకు ప్రజలు ఆసక్తి కనపరుస్తున్నారు. ముఖ్యంగా దోస, బీరకాయ, ముల్లంగి, మిరప, టమోటాలు వివిధ వికృత ఆకారాలు కలిగి ఉన్నాయి. మానవుని అవయవాల రూపాల్లో కూడా కూరగాయలు కలిగి ఉండడం విశేషం. సంక్రాంతి పండగ సందర్భంగా వికృత రూపంలో ఉండే కూరగాయలు సంతకు రావడం అందరిని ఆకట్టుకొంది.

## ఐకమత్యంతోనే రాజ్యాధికారం సాధిద్దాం

కాపు సంక్షేమ సేన రాష్ట్ర గౌరవ సలహాదారులు శ్రీనివాసులు




పీలేరు, జనవరి 11 ప్రభాతవార్తః

ఐకమత్యంతోనే రాజ్యాధికారం సాధించాలని కాపు సంక్షేమసేన సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు, రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ ఆమంచి శ్రీనివాసరావు, అలియాస్ ఆమంచి స్వాములు అన్నారు. మండలంలోని గూడరేవుపల్లె మార్గంలోని మొరవవడ్డిపల్లెలోగల ఎస్‌వీఆర్ కళ్యాణమండపంలో బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పదిహేను శాతం ఉన్న వాళ్లు అధికారం చేపట్టినప్పటికి రాష్ట్రంలో 25 శాతం ఉన్న కాపులు అధికారం కోసం ఐకమత్యంతో ఒక సైన్యంలా లక్ష్యసాధన సాధించి లక్ష్యాన్ని ఛేదించాలన్నారు. కాపు కాసిన కాపు రాజైతే ఎలా ఉంటాడో ఆనాడు శ్రీకృష్ణదేవరాయలు చాటిచెప్పారన్నారు. మనకు అండగా రాజ్యాధికారం సాధించడానికి కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు హరిరామ జోగయ్య ఉన్నారని అందరూ కలిసి ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజకీయాల్లో పవన్‌కళ్యాణ్ ఒక దీక్షతో ముందుకు వెళుతున్నారని ఆయన ఆశయం కోసం ఆయన ఏనిర్ణయం తీసుకున్నా మనమంతా ఆయన నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్, మదనపల్లె ఆర్ఆర్ జ్యువెలర్స్ అధినేత రామాంజులు, శరత్‌బాబు, రెడ్డిరాణి, కాపు సంక్షేమ సేన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి దారం అనిత, మోకాటి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులో జరగనున్న చంద్రబాబు బహిరంగ సభకు తరలిరండి

తెదేపా జాతీయ నేత నల్లారి కార్యకర్తలు, నాయకులకు పిలుపు

పీలేరు, జనవరి 11 ప్రభాతవార్తః



ఈనెల 24న పీలేరులో జరిగే చంద్రబాబు బహిరంగ సభను క్షేత్రస్థాయిలో ప్రజలు అభిమానులు, తెదేపా శ్రేణులు భారీగా తరలిరావాలని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ, కలకడ, మండలాల్లో పర్యటించి తెదేపా నాయకులు, కార్యకర్తలు అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వారిగా ప్రతి బూత్ నుంచి రమామరి రెండువందల మంది తగ్గకుండా ద్విచక్రవాహనాలు, కార్లతో అనుకూలంగా వాహనాలలో తెదేపా, జనసేన నాయకులు, అనుబంధ సంఘాలు సానుభూతి పరులు పెద్దఎత్తున పాల్గొని చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీగంగమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.64,277లు

పీలేరు, జనవరి 11 ప్రభాతవార్తః

వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామం శ్రీగుంటి గంగమ్మ దేవత దేవస్థానంకు సంబంధించిన హుండీ లెక్కింపు వలన రూ.64,277లు నగదు వచ్చింది. ఈనగదును ఇండియన్‌బ్యాంకు చింతపర్తి నందు జమచేయడమైంది. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ తనికీ అధికారి రవికిరన్‌కుమార్‌రెడ్డి వారి పర్యవేక్షణలో లెక్కించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారని ఈవో మంజుల తెలిపారు.

## భూతగాదాలతో దంపతులపై విచక్షణా రహితంగా దాడి

పీలేరు, జనవరి 11 ప్రభాతవార్తః

కలకడ పట్టణంలోని యర్రయ్య గారిపల్లెకు చెందిన ఆనంద్, శశికళ దంపతులపై దాడి జరిగిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది. ఇరు వర్గాలకు భూతగాదాలతో కొద్దిరోజులుగా ఒకరినొకరు దూషించుకుంటున్నారు. ఆక్రమంలోనే ఒక వర్గం ఆనంద, శశికళ దంపతులపై ఇంటిలోకి చొరబడి విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. సీసీ పుటేజీలో రికార్డు అయిన సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువర్గాలను చెదరగొట్టారు.

## 32వ బ్రాహ్మణ పరిచయ వివాహ వేదిక

పీలేరు , జనవరి 11 ప్రభాతవార్తః



అఖిల భారత స్థాయి 32వ బ్రాహ్మణ పరిచయ వివాహవేదిక, ఉచిత సామూహిక షష్టిపూర్తి కార్యక్రమాల గోడపత్రిక పీలేరు బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయం నందు ఆవిష్కరించారు. శ్రీకంచికామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి కళ్యాణోపాధ్యాయ కీర్తిశేషులు సూర్యప్రకాష్ ఆశీస్సులతో 28వ తేదీ ఆదివారం 32వ అఖిల భారత స్థాయి అన్ని శాఖల వధూవరుల వివాహ పరిచయ వేదిక ఉచిత షష్టిపూర్తి కార్యక్రమం తిరుపతి కంచి మఠం, ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా నిర్వహించబడును. ఈకార్యక్రమంలోఅఖిల భారత బ్రాహ్మణ కళ్యాణోపాధ్యాయ వివాహ సమాచార కేంద్రంసంఘం తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడును, బ్రాహ్మణ కుటుంబాలు వారి కాబోవు వధూవరుల వివరాలను 18వ తేదీ ఉదయం 8.30గంటల నుంచి నమోదు చేయబడును, వివరాలకు 9440271154, 9247844244 లను సంప్రదించాలని కోరారు. అనంతరం సుమారు 1000 మంది వధూవరుల వివరముల పుస్తకాలను ఉచితంగా ఇవ్వబడును, ఈకార్యక్రమంలో పీలేరు బ్రాహ్మన సంఘం కార్యదర్శి ఉద్యాఫణీంద్రశర్మ, తెనాలి రామసుబ్రమణ్యం, కష్ణప్రసాద్, వెంకటేశ్వరరావు, శేషగిరిరావు, సుబ్బారావు, పద్మావతి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

పీలేరు, జనవరి 11 ప్రభాతవార్తః



స్థానిక డిపో మెయిన్ గేటు వద్ద డిపోమేనేజరు బండ్ల కుమార్ ఆధ్వర్యంలో గురువారం గేట్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజరు మాట్లాడుతూ బెస్టు కేఎంపీఎల్ తెచ్చినటువంటి డ్రైవర్లకు క్యాష్ అవార్డును అందజేశారు. బీఆర్‌సీ నాయక్ ఇంధన పొదుపులో అత్యధిక పొదుపు 88 లీటర్లు డీజిల్ ఆయిల్ పొదుపు చేశారు అందుకు బహుమతిగా రూ.500 నగదు అవార్డు అందజేశారు. గంగయ్య ఇంధన పొదుపులో అత్యధిక పొదుపు 67 లీటర్లు పొదుపుచేసి రూ.300 నగదు బహుమతి అందజేశారు. ఫర్ఫామెన్సు తెచ్చిన కండెక్టర్లకు ప్రశంసాపత్రం అందజేశారు. సమావేశంలో ట్రాఫిక్, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి రథం కోసం ఆకేపాటి ఐదు లక్షల విరాళం

చిట్వేలి, జనవరి 11 ప్రభాతవార్త



ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళుతున్న చిట్వేలి మానవతాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 4చక్రాల శాంతి రథం కోసం ఆశాఖ గౌరవ ఉపాధ్యక్షులు ఆకేపాటి వెంకటరెడ్డి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారని ఆ శాఖ కార్యదర్శి కె.సాయిరాం తెలిపారు. గురువారం స్థానిక శివాలయంలో జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించినట్లు తెలియపరిచారు. అంతిమయాత్రలో ఉపయగించే ఈ శాంతి రథం త్వరలో అందుబాటులోకి వస్తుందని మండల పరిధిలోని అన్ని గ్రామాల వారు ఉపయోగించుకోవచ్చునని, నేను భాగస్వామి అయినందుకు మిక్కిలి సంతోషంగా ఉందని ఆకేపాటి వెంకటరెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మానవతా సభ్యులు, మండల ప్రజలు వెంకటరెడ్డికి అభినందనలు తెలిపారు.

## దగాకోరు ప్రభుత్వానికి నిదర్శనం వైసిపి : కస్తూరి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో దగాకోరు ప్రభుత్వానికి నిదర్శనం వైఎస్ ప్రభుత్వమని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు ఇన్‌ఛార్జి విశ్వనాథ్‌నాయుడు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ వైకాపా పాలనలో జీవనాధారం కోసం ఈ ప్రాంతం నుండి వేరే ప్రాంతాలకు వలస వెళుతున్నారని, పూర్తిస్థాయిలో రాష్ట్రంలో రాక్షస పాలనకు నాందిగా వైసిపి ప్రభుత్వం పని చేస్తున్నదని, ముఖ్యంగా ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని చిన్నాభిన్నంగా విభజించి పాలిస్తున్నారని కస్తూరి అన్నారు. ప్రస్తుతం రా కదలిరా అనే కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రజలు నీరాజనాలు కురిపిస్తున్నారని అన్నారు. ప్రజలు త్వరలోనే వైసిపి ప్రభుత్వానికి చుక్కలు చూపించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ వెంకటసుబ్బయ్య, దొమ్మా శివ, రాష్ట్ర బిసిసిఎల్ ఉపాధ్యక్షులు కమతం నాగరాజు, రమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురు అరెస్టు

ములకలచెరువు, జనవరి 11 ప్రభాతవార్త :

పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. ఎస్ఐ కతనం మేరకు వివరాలు ఇల ఉన్నాయి. ములకలచెరువు మండలం, కోనేటివారిపల్లె పంచాయితీ, ఏడు మడకలవారిపల్లెలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న వారిని అరెస్టుచేసి వారినుంచి రూ.7140లు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుషారుగా ఆడుదాం ఆంధ్రా

రామాపురం, జనవరి 11, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యువత ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో పాల్గొంటూ హుషారుగా క్రీడాకారులతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొని నిర్వహిస్తున్నారు. మండలంలోని గువ్వల చెరువు, కల్పనాచెరువు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో ఫైనల్‌లో నిలబడ్డాయి. ఆయా గ్రామాల సర్పంచులు రఘురామయ్య, శివయ్య క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫైనల్ మ్యాచ్‌లు ప్రారంభించారు. అనంతనం కసిరెడ్డి గారిపల్లె క్రికెట్ టీంపై గువ్వల చెరువు టీం గెలుపొందింది. ఈ క్రీడా ఉత్సవాలకు ఆయా గ్రామాల నాయకులు శివయ్య, రఘురాం, సుబ్బయ్య, ఉపసర్పంచ్ మామిళ్ల శివయ్య, బాబు, పంచాయతీ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

కడప లీగల్, జనవరి 11, ప్రభాతవార్త:

ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం-2022ను వెంటనే రద్దు చేయాలని కడప జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులతో పాటు పలు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని భూ వివాదాలకు సంబంధించి ఈ చట్టం న్యాయ వ్యవస్థ యొక్క పరిధిని, అధికారాలను దూరం చేస్తుందని తతీర్పు ఇచ్చే అధికారాన్ని కోర్టుల నుంచి ప్రభుత్వ అధికారుల చేతుల్లోకి తీసుకెళ్తోందని తత్ఫలితంగా భూ ఆక్రమణదారులకు, రాజకీయ నాయకులకు మరియు బడా బాబులకు ఈ చట్టం ఓ ఆయుధంగా తయారవుతుందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు కోటిరెడ్డి సర్కిల్ నుంచి కలెక్టర్ బంగ్లా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కర్నాటి భువన ఏకాదశిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు రామ కొండయ్య, ఏపీ న్యాయవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.సింగనమల సుమన్, రాంప్రసాద్‌రెడ్డి, పీఎస్ బాలసుబ్రమణ్యం, సంపత్‌కుమార్, గుర్రప్ప, ధీరజ్, వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్ల నాజల్ పంప్స్ చోరీ దొంగ అరెస్టు

**రూ.20లక్షల విలువ గల నాజల్స్ కారుసీజ్ : డిఎస్‌పి కేశప్ప**

మదనపల్లెక్రైం, జనవరి 11 ప్రభాతవార్త :



మదనపల్లె కేంద్రంగా టయోటా కార్లలో ఖరీదైన నాజల్ పంప్స్ దొంగలించే నిందితున్ని గురువారం ముదివేడు పోలీసులు అరెస్టు చేవారు. అరెస్టుకు సంబంధించిన డిఎస్‌పి కేశప్ప విలేకర్లకు తెలిపిన వివరాల మేరకు తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని పెద్దమండ్యం మండలం, కలిచెర్ల బండమీదవీధికి చెందిన చాంద్‌బాషా కుమారుడు ఎం.హర్షద్(19) మదనపల్లె కేంద్రంగా ఖరీదైన కార్లల్లో గుట్టుచప్పుడు కాకుండా నాజల్ పంప్స్ చోరీ చేసేవారన్నారు. చోరీ చేసిన నాజల్‌పంప్స్‌ను కారుల్లో కర్నాటకాకు తరలించి బెంగుళూరులో విక్రయించే వాడని చెప్పారు. ఈ నేపథ్యంలో ముదివేడు పోలీసులు కార్లలో నాజల్ పంప్స్ విప్పుకొని కారులో బెంగుళూరుకు తరలిస్తుండగా హర్షద్‌ను మదనపల్లె సమీపంలో అదుపులోకి తీసుకొని అతని వద్ద పట్టుబడిన రూ.20లక్షలు విలువ చేసే పంప్స్, కారును సీజ్ చేసి నిందితున్ని ముదివేడు పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన సిఐ, ఎస్ఐ, సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.

# యువత క్రీడలు పట్ల ఆసక్తి చూపాలి

**టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమ్మర్తి జగన్ మోహన్ రాజు**

సిద్ధవటం జనవరి 11,ప్రభాతవార్త



మండల పరిధిలోని మాచుపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరై ఆయన మాట్లాడుతూ యువత ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ప్రతిభను కనపరచడం అభినందనీయమని,క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. అంతకముందు పెద్ద ఎత్తున బాణసంచా పేలుస్తూ,బ్యాండ్ వాయిద్యాల మధ్య పూల వర్షం కురిపిస్తూ దారి పొడవునా జగన్ మోహన్ రాజుకు ఘన స్వాగతం పలికిన స్థానిక నాయకులు యువత, కార్యకర్తలు,పాల్గొన్నారు.రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని ఆదర్శించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి మోహన్ రెడ్డి,దశరధరామ నాయుడు,బొడ్డే లక్ష్మీ నారాయణ నాయుడు,దారపునేని రాజేష్ నాయుడు, పుత్త రామచంద్రయ్య నాగ ముని రెడ్డి,రాజశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంద్రా-క్రీడా సంబరాలు

గోపవరం,జనవరి 11 ప్రభాతవార్త;



ఆడుదాం ఆంద్రా క్రీడా సంబరాలు ఈ ఏడాది సంక్రాంతి సంబరాలలో కలిసి పోయాయి.ఈ మేరకు ప్రతి గ్రామంలోని యువత ఆనందోత్సాహాలలో మునిగి పోయారు.ఇందులో బాగంగా గురువారం ఎంపిడిఓ సాయినాయక్ ఆధ్వర్యంలో మండలంలో ఆటల పోటీలు జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలలో పాల్గొనే వారికి రోజు రోజుకి ఉత్సాహం రెట్టింపు అవుతుందన్నారు.రచాయిపేటకు చెందిన బాలుర టీమ్ వాలీబాల్,కబడీలో గెలుపొందిందన్నారు.బ్రాహ్మణపల్లెకు చెందిన బాలికల టీమ్ వాలీబాల్ బేట్మెంటెన్‌లో,అదే గ్రామానికి చెందిన బాలుర టీమ్ బెట్మెంటిన్,కబడీ గోపవరానికి చెందిన బాలికల టీమ్‌లు ఆటల పోటీలలో గెలుపొందారన్నారు.కార్యక్రమంలో రచాయిపేట గ్రామ పంచాయితీ కార్యదర్శి నిఖిత పిడి మాస్టర్లు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వ పథకాలపై సంకల్పయాత్రలో అవగాహన

బ్రహ్మంగారిమఠం, జనవరి11 (ప్రభాతవార్త ):

ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని బీజేపీ మైదుకూరు ఇన్‌చార్జి మాచనూరు సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ హయాంలో పేద, బడుగు, బలహీనవర్గాల కోసం, కోట్లాది రూపాయలు ప్రజలకోసం వంట గ్యాస్ రాయితీ, రైతులకు సబ్సిడి ఎరువులు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, కిశోర బాలికలకు గర్భవతులకు, బాలింతలకు ఉపయోగపడే ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టిన ఘనత నరేంద్రమోడికే దక్కిందన్నారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు 18-40 సంవత్సరాలవారికి బ్యాంక్‌ల ద్వారా ఇన్సూరెన్స్, అటల్ పెన్షన్ యోజన , తొలికాన్పులో పాపపడితే 6వేలు, 5 కేజీల చొప్పన బియ్యం అందజేయడంతో పాటు కరోనా తగ్గించేందుకు వ్యాక్సిన్‌ను అందజేసిన ఘనత నరేంద్రమోడీకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి, సర్పంచ్ భర్త చిలమల నారాయణ, బ్యాంక్ మేనేజర్లు, మండల బీజేపీ అధ్యక్షులు చంద్ర ఓబుల్‌రెడ్డి, వార్డు మెంబర్ వజ్రాలబ్రహ్మయ్య, ప్రభుత్వ శాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

# జగనన్న తోడు చిరు వ్యాపారులకు వరం

**ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెసి ఫర్మా అహ్మద్ ఖాన్**

రాయచోటి,జనవరి 11, ప్రభాత వార్త :



జగనన్న తోడు చిరు వ్యాపారులకు వరంలాంటిదని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగనన్న తోడు 8వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీ లేని ఋణాలు పొంది సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రీయంబర్స్ మెంట్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం చిరు వ్యాపారులకు రూ.10వేలు వడ్డీ లేని ఋణాలు ఇవ్వడంతో వారి ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, ఈ డబ్బును అవసరాలకు ఉపయోగించుకొని ఆర్థిక అబభివృద్ధి పథంలో పయనించాలన్నారు. జిల్లాలో మొత్తం 13269 మంది లబ్దిదారులకు రూ.1404 లక్షలు లబ్దిదారుల ఖాతాలకు జమ చేశారు. సకాలంలో ఋణాలు చెల్లించిన 17698 మందికి రూ. 42.43 లక్షలు వడ్డీ రీయంబర్స్ మెంట్ కింద జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డిఆర్‌డిఎ పిడి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్దిదారులకు మెగా చెక్‌ను అందజేశారు.

# సిల్క్ హబ్ సెంటర్‌ను సందర్శించిన సౌత్ కొరియా టీం

రాయచోటి,జనవరి 11, ప్రభాత వార్త :



రాయచోటి పాల్‌టెక్నిక్ కాలేజిలో ఉన్న సిల్క్ హబ్ సెంటర్‌ను గుడ్ నైబర్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ సౌత్ కొరియా టీం గురువవారం సందర్శించారు. ట్రైనింగ్ తీసుకొంటున్న అభ్యర్థులతో మాట్లాడి వారికి ఎటువంటి ట్రైనింగ్ ఇస్తున్నారు అని అడిగి తెలుసుకొన్నారు. మౌళిక సదుపాయాలు శిక్షణ అనంతరం స్కిల్ డెవప్‌మెంట్ ద్వారా వారికి ఏ విధమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ నైబర్స్ మేనేజర్ నాగేశ్వరరావు, కొరియూ టీం మెంబర్స్, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకత్వ నైపుణ్యం, వ్యక్తిత్వ అభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఏఓ

ముద్దనూరు, జనవరి 11, ప్రభాతవార్త:



విజయవాడలోని సమేథీ శిక్షణా సంస్థలో నాయకత్వంలో నైపుణ్యాలు, వ్యక్తిత్వ అభివృద్ధిపైన గురువారం రోజు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏఓ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమము సమేథీ డైరెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణలో బాగంగా సీనియర్ శాస్త్రవేత్త(విస్తరణ విభాగం) డాక్టర్ ఏ.లలిత మాట్లాడుతూ శిక్షణలో పాల్గొన్న వ్యవసాయ అధికారులకు నాయకత్వంలో నైపుణ్యం మరియు వ్యక్తిత్వ అభివృద్ధి గురించి శిక్షణను అందించారు. ప్రతి అధికారి చేసే ప్రతి పని, ప్రతి పథకం కూడ ప్రతి రైతు ముంగిటకు సమాచారం సమాచారం చేరే విధముగా సాంకేతిక యాప్‌లను ఉపయోగించి సమాచారం సకాలంలో రైతులకే చేరేవిధంగా ఆంగ్రు విశ్వవిద్యాలయం వారు రూపొందించిన ఆంగ్రు చాట్ బాట్ రోబోను ఉపయోగించే విధముగా ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు వ్యవసాయ రంగంలో అనేక మార్పులు గురించి మరియు నూతన వంగడాలు, సాగులో సలహాలు, సస్య రక్షణలోసమగ్ర మెళకువలు, డ్రోన్ పరికరం ద్వారా మందుల పిచికారి గురించి తెలుసుకోవడానికి ప్రతి రైతు ఈ నెంబరును 94949 21873 ముబైల్‌లో సేవ్ చేసుకొని వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపితే రైతులకు కావాల్సిన సమగ్ర సమాచారమును మాతృభాష ద్వారా ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా, చదువుకునే విధంగా తెలుగులో సమాచారం అందుతుందని తెలిపారు. తదుపరి విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త లామ్ గుంటూరు నుండి వచ్చిన డాక్టర్ ఎం.వెంకటరాములు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ప్రతి రైతుకు సులువుగా అర్థమయ్యే విధంగా, అన్ని విధాల తెలిసేవిధంగా పనిచేసి మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన ఏడీఏలు, వ్యవసాయ అధికారులు, సమేధి వ్యవసాయ అధికారి అనురాధ మరియు సిబ్బంది చంద్రబాబు, దుర్గారావు పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రవిశంకర్‌కు ఘనసన్మానం

బద్వేలు, జనవరి11 (ప్రభాతవార్త ):



డెమొక్రటిక్ పీఆర్‌టీయూ వైఎస్సార్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన రవిశంకర్‌ను మానుగుంట గురువారం అమ్మడ్రైవింగ్ స్కూల్‌లో ఘనంగా సత్కరించారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ప్రభలవీటి వెంకటరమణయ్య మాట్లాడుతూ గోపవరం మండల శీలంవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయునున్న మానుగుంట రవిశంకర్ విద్యార్థులకు చక్కని విద్య నందించడంతో పాటు తన స్వయం కృషితో ఈ స్థాయికి రావడం అభినందనీయమన్నారు. గతంలోను జిల్లా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో ఆయన పలు పాఠశాలలో విద్యార్థులకు డైరీలు, విద్యాసామాగ్రిని అందజేయడంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేసి వారి మన్ననలు పొందారన్నారు.ఆయన ముమ్ముందు రోజులలోను ఇలాంటి పదవులు ఎన్నో పొందాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో దీపక్ డ్రైవింగ్ స్కూల్ అధినేత కాలువ చెన్నయ్య, అమ్మ డ్రైవింగ్ స్కూల్ అధినేత నాగరాజు, కృష్ణ దేవరాయనగర్ గాజుల కుమార్, జర్నలిస్టులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.

# అవకాశం వస్తే ఆశీస్సులు ఉండాలి

**ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యను కోరిన యల్లటూరి బ్రదర్స్**

రాజంపేట,జనవరి 11,ప్రభాతవార్త.



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గానికి జనసేన టికెట్ దక్కితే రాజకీయపరంగా మీ ఆశీస్సులు మాకు ఉండాలని రాజంపేట నియోజకవర్గం జనసేనపార్టీ అధ్యక్షుడు యల్లటూరి శ్రీనివాసులు ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కోరారు. గురువారం యల్లటూరి బ్రదర్స్ అయిన యల్లటూరి శ్రీనివాస రాజు,శివరామ రాజులు ఎమ్మెల్సీ రామచంద్రయ్యను తన స్వగృహంలో మర్యాదపూర్వకరంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ స్థానం జనసేన పార్టీకి ఇవ్వడం జరుగుతుందని,ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు అన్నారు.ఇదే జరిగితే ఆస్థానం అభ్యర్థిగా తననే కేటాయిస్తారని,దీనికిగాను సీనియర్ నాయకులుగా ప్రస్తుత ఎమ్మెల్సీగా అనుభవం ఉన్న పెద్దలైన మీరు మాకు ఆశీస్సులు ఇచ్చి,అన్ని విధాల రాజకీయ పరిజ్ఞానాన్ని అందజేసి,అండగా నిలవాలని కోరారు. దీంతో రామచంద్రయ్య స్పందించి మనవారు ఎక్కడున్నా తెలుగుదేశం జనసేన పార్టీలతో కలిసి పోటీ చేసే అభ్యర్థులకు వారి గెలుపు కోసం తమ వంతు కృషి చేసి,అవసరమైతే ప్రచారం చేసి అభ్యర్థి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేనల కూటమితో అధికారాన్ని దక్కించుకోవాలని అధిష్టానాలు పట్టుదలతో,కృత నిశ్చయంతో ఉన్నాయన్నారు.అదేవిధంగా పార్టీ టికెట్లు పొందే అభ్యర్థులు కార్యకర్తలు రెండు పార్టీల రథసారథులు పట్టుదలతో పనిచేసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నెలకొల్పేలందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం యల్లటూరి సోదరులు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసరాజు, నందలూరు మాజీ జెడ్పిటీసి శివరామరాజులు ఆయనకు శాలువా కప్పి,సన్మానించి ఆయన దగ్గర ఆశీస్సులు పొందారు.

# సమస్యలు చెప్పండి... పరిష్కారం పొందండి

**రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

రైల్వేకోడూరు రూరల్, జనవరి 11 ప్రభాతవార్త



సమస్యలు చెప్పండి... పరిష్కారం పొందండి... ముఖ్యమంత్రి ఆశయం ఇది అని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు మండలంలోని సర్పంచ్‌లతోను, ఎంపిటిసిలతోను ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిఒక్క ప్రజాప్రతినిధి బాధ్యతలతో తమ తమ పంచాయతిలను విజయవంతంగా అభివృద్ధి చేసుకోవాలని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నారని అన్నారు. తాగునీరు, సిమెంట్‌రోడ్లు, మౌళిక వసతులు కల్పించేదిశగా వైసిపి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తున్నదని అన్నారు. తెలుగుదేశంపార్టీ ఒక మునిగిపోయిన పడవ అని, దానిని నమ్మాల్సిన అవసరమే లేదని అన్నారు. భవిష్యత్తులో వైసిపి ప్రభుత్వం ద్వారా పూర్తిస్థాయిలో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, రైల్వేకోడూరు మండలంలోని 21 పంచాయతిల అభివృద్ధికి నిధులను కేటాయించి అన్నివిధాల అభివృద్ధి పరుస్తామని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వారి అవసరాలను వెంటనే తెలియజేయాలని, అదేవిధంగా వాటి పరిష్కారం పొందాలని కొరముట్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిడిఒ జాషువా, హేమనవర్మ, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సర్పంచ్‌లు దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, గోపి, యజ్ఞం చంద్రశేఖర్, రామక్రిష్ణ, శ్రీరామ్‌వినోద్‌తో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంప్రదాయాలను ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలు

**టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు**

రాజంపేట అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త





గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతి ఇంటా రంగవల్లులు 15 రోజుల పాటు పోటీలు పడి మహిళలు వేస్తారని, ఇంటికి అందం ముగ్గులు అని, ఈ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. గ్రామ పంచాయతి స్థాయిలో నిర్వహించిన పోటీలకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. పంచాయతి స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు మండలస్థాయిలో మరలా పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తామన్నారు. అంతరించిపో తున్న సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ కోసమే రంగవల్లుల పోటీలను ప్రతి పంచాయతిలో నిర్వహించామన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సా హాల మధ్య నిర్వహించుకునేలా పండుగ వాతావరణం గ్రామాల్లో నింపేందుకు ముగ్గుల పోటీలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో టిడిపి జిల్లా మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరస య్యానాయుడు, మండలపార్టీ ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, పార్లమెంట్ కార్యనిర్వా హక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్యనాయుడు

# సిఎంను కలిసిన గాలివీటి సోదరులు

వీరబల్లి ,జనవరి 11, ప్రభాత వార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని వీరబల్లి మండలానికి చెందిన పూర్వ లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గపు మాజీ ఎమ్మెల్యే కీర్తి శేసులు గాలివీటి విశ్వనాథరెడ్డి కుమారులు గాలివీటి విశ్వనాథరెడ్డి, గాలివీటి రాజేంద్రనాథరెడ్డి, ఆయన మనవడు గాలివీటి విజయ్‌సాగర్‌రెడ్డి (మదన్‌రెడ్డి)లు బుధవారం సీఎంను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సీఎంతో మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చర్చించినట్లు తెలిపారు. అంతేకాకుండా మండలానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ రాజకీయ అంశాలపైన క్షుణ్ణంగా చర్చించినట్లు వారు తెలిపారు.

# డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌యూనివర్శిటీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

వైవీయూ, జనవరి 11, ప్రభాతవార్త



డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో సంక్రాంతి ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపకు లు,విద్యార్థులు రంగవల్లులతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా విచ్చేసిన వైస్ చాన్సలర్ బి. ఆంజనేయ ప్రసాద్,రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి హాజరై ప్రారంభించారు. భోగిమంటలు వెలిగించి, సంక్రాంతి లక్ష్మికి పూజలు నిర్వహించి పండుగను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ ఎంతో ముఖ్యమైదన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి, ఆధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందగురుస్వామి 274 ఆరాధన గురు పూజోత్సవం

బ్రహ్మంగారిమఠం, జనవరి11 (ప్రభాతవార్త ):

యోగులు, పుంగవులు, అవధూతలకు నిలయమైన బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని పలుగురాళ్లపల్లె గ్రామం నందు జీవ సమాధి నిష్ట వహించిన శ్రీ గోవింద గురుస్వామి 274వ ఆరాధన మహోత్సవా సందర్భంగా 2వ రోజు గురువారం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులచే హోమాలు, పూజలు లండన్ దేశం నుంచి స్థిర పడిన పీఠాధిపతి యాదాటి శ్రీనివాస శర్మ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ గురుపూజ మహోత్సవాలకు గురుపాదుకపూజ వందనం , శివాలలిత శ్రీ లక్ష్మినారాయణ, శంకరచార్య, భక్త అష్టోత్తరం వంటి పూజా కార్యక్రమాలతో పాటు ఉత్తర ప్రదేశ్ నుంచి సామవేద పండితులు రాజస్తాన్ నుంచి శుక్ల యజుర్వేద సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తగా తయారు చేసిన శ్రీ గోవింద గురుస్వామి పంచలోహ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా గ్రామోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదాటి సురేష్ శర్మ పర్యవేక్షణలో రాయిపెద్ది సుబ్రమణేశ్వర శర్మ, చప్పలి నాగరాజశర్మ, చెప్పలి వెంకటసుబ్బయ్య, చెప్పలి వెంకటేశ్వర్లుతో పాటు తదితర ప్రాంత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త:



రాష్ట్రంలోప్రజా సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డిలు తెలిపారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ రాజేశ్వరి కాలనీలో గురువారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని ప్రజాసంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణ రెడ్డి, రామాజీ ఓబులేస్, పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్‌మొహిద్దీన్, 6వ వార్డు మైనార్టీ నాయకుడు కమాల్‌బాష, సాయిరెడ్డి, జనసేన నాయకులు జీలాన్‌బాష, డిష్ ప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

మైదుకూరు జనవరి 11, ప్రభాత వార్త :



నియోజక వర్గంలోని పలుగ్రామాల బాధితులకు గురువారం వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి చెతుల మీద సిఎం రిలీఫ్ పండు చెక్కులను పంపిణీ చెశారు.దాదాపు 20లక్షల 83వేల రూపాయల చెక్కులను సంబందిత బాదితులకు అందించారు.చాపాడు సానేపల్లి వెంకట క్రిష్ణారెడ్డికి 5లక్షల 50వేలు,చాపాడు మండలం విశ్వనాథపురం భూమిరెడ్డి లక్ష్మిదేవికి 2లక్షల 70వేలు,దువ్వూరు మండలం ఎకోపల్లె పంగా సుభదస్తగిరమ్మకు 2 లక్షలు,పున్నం లక్ష్మీదేవికి 2లక్షలు,ఎనమల భాలవెంకట సుబ్బయ్యకు 70వేలు, తుమ్మలూరు శివశంకర్ రెడ్డికి 48వేలు,వీరంరెడ్డి వీరారెడ్డికి 1లక్షా70వేలు, ఉమ్మిడాల సుబ్బరత్నమ్మకు 2లక్షల 25వేలు సయ్యద్ మహమ్మద్‌కు 3లక్షల 50వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి,మూలే సుధాకర్ రెడ్డి,రఘురామయ్య,కానాల జయచంద్రారెడ్డి తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నమాచార్య ఫార్మసి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

రాజంపేట అర్బన్, జనవరి 11 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఫార్మసి కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో ఫార్మసి విద్యార్థినులు పెద్దఎత్తున రంగవల్లులు వేశారు. అలాగే చేతితో తయారు చేసిన ఆర్టి క్రాఫ్‌ను తీర్చిదిద్దారు. భోగిమంటలు వేశారు. అమ్మాయిలు గొబ్బిళ్ల పాటలతో అలరించారు. 3 రోజుల ముందే కళాశాలకు సంక్రాంతి వచ్చిందని వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి పేర్కొన్నారు. రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అమ్మాయిలు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రధారణతో భోగిమంటలు, రంగవల్లులు, ఇతర పోటీల్లో పాల్గొన్నారు.

# గడప గడపలో వెంటనే సమస్యలు పరిష్కారం

గుర్రంకొండ, జనవరి 11, ప్రభాతవార్త



గుర్రంకొండలో జరిగిన గడప గడప కార్యక్రమంలో ప్రజలు అడిగిన సమస్యలకు వెంటనే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరిష్కారం చూపారు. గురువారం గుర్రంకొండలోని ఇందిరామ్మకా లనీ, దర్గావీధి, బజారువీధి, తాళెంవీధిలలో ఎమ్మెల్యే గడప గడప కార్యక్రమం నిర్వహించారు. ఇందిరమ్మకాలనీలో సిమెంట్‌రోడ్లు, అర్హులైనవారికి ఇళ్లు, సకాలం లో సర్పంచ్ జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్‌లు దరఖాస్తు చేసి అర్హులందరికీ అందడంతో ఎమ్మెల్యే ముందు లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు. గుర్రంకొం డలో ప్రజలకు అందుబాటులో వుంటూ సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు లబ్దిదారులు ఎమ్మెల్యే ముందు చెప్పడంతో ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులను అభినందించారు. గ్రామంలో నీటి సమస్యలు లేకుండా చూస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, ఎంపిపి నక్కా చంద్రశేకర్, ఆర్‌బికె అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ఆర్‌బికె డైరెక్టర్ మురాషావలి, నాయకులు నాయిని శివశంకర్, నూర్, నక్కా మధు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆవిష్కరించిన ఘనత సీఎం జగన్‌దే

**ఎమ్మెల్యే రాచమల్లు**

ప్రొద్దుటూరు, జనవరి 11, ప్రభాతవార్త:



ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలను కలగలిపి ప్రజాస్వామ్య భావములతో జీవనం కొనసాగించే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులు బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను రాష్ట్రంలో ఆవిష్కరించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 19న విజయవాడలో 400కోట్ల అంచనా వ్యాయంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజికవర్గ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ దేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు ఎందరో ఆవిష్కరించిన ఆయన ఆశయాలను ఆలోచనలకు ఆవిష్కరించిన ఘనత ఒక్క జగన్‌కే దక్కుతుందన్నారు. సీఎం వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగ పదవులలో అవకాశం ఇచ్చి రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారన్నారు. ప్రొద్దుటూరు నియోజికవర్గంలో రాజుపాళెం మండల అధ్యక్షురాలిగా, సోములవారిపల్లె పంచాయతీ సర్పంచ్‌గా మోపూరి ప్రశాంతి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్‌గా జేష్ఠాది శారద, కౌన్సిలర్లుగా పందిటి సరోజ, గుర్రం లావణ్య, రాగుల శాంతిలకు అవకాశం కల్పించడమే నిదర్శనం అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఎస్సీ, ఎస్టీలకు ఇంత పెద్దఎత్తున రాజ్యాంగ పదవులు కట్టబెట్టిన దాఖలాలు లేవన్నారు. అలాంటి ప్రజాస్వామ్య భావాలు గల రాజ్యాంగాన్ని రచించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసి ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో పాల్గొనేందుకు ప్రొద్దుటూరు నియోజికవర్గం నుండి ప్రతి సచివాలయానికి ఐదుగురు చొప్పున సమీకరించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. సీఎం జగన్ ఆదేశాలను తప్పక పాటించేవాడిగా విగ్రహ ఆవిష్కరణ సభలో పాల్గొనేందుకు నియోజికవర్గం వ్యాప్తంగా సమీకరించడంలో భాగంగానే సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. త్వరలో వైసిపి ఎస్సీ సెల్ నాయకులతో చర్చించి తగిన ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. ఆ మహనీయులు విగ్రహావిష్కరణ సభకు తరలి వెల్లి ఏర్పాటుచేసిన సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీస్‌కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, ఎస్సీ ప్రజాప్రతినిధులు జేష్ఠాది శారద, మోపూరి ప్రశాంతి, గుర్రం లావణ్య, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్ముల దిన్నె సుధాకర్, మాదిగ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోసా మనోహర్, విజయసారధి, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.